క్లుప్తంగా

సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న సతీష్



స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది వివిధ రంగాల్లో సేవ చేసేవారికి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అందించే 'సావిత్రిబాయి పూలే ద లీడర్' అవార్డుకు ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, పార్టీ వరంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ప్రకాశం హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సతీష్‌కు అవార్డు అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అవార్డుతో తన బాధ్యత మరింతగా పెరిగిందని, అవార్డు అందించిన వారికి, సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఫెడరేషన్ నేతలు దుర్గారావు, యుగేందర్, రాకేష్, చక్రి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రామవరం గ్రామానికి చెందిన విమల..



కొడకండ్ల: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బాల్నె విమల సావిత్రిబాయి పూలే అవార్డును అందుకొంది. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, వయోజన విద్య రాష్ట్ర డైరెక్టర్ బండి సాయన్నల చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకొంది. ఇంటి సమీపంలోని పిల్లలకు విద్యనందిస్తున్నందుకు ఆమె కృషిని బీసీ సంఘం గుర్తించి అవార్డుకు ఎంపిక చేసింది.

దరఖాస్తు పత్రాల కొరత

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరుగుతుండగా బుధవారం ఆయా గ్రామాల్లో సరిపడా దరఖాస్తు పత్రాలులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామ పంచాయతీలకు సరిపడా ఫారాలు వచ్చినా పలువురు ఒకటికి మించి పత్రాలు తీసుకెళ్లడంతో కొరత ఏర్పడింది. దాంతో గ్రామసభల వద్ద దరఖాస్తు పత్రాల కోసం ప్రజల తోపులాటలు, గొడవలు చోటుచేసుకున్నాయి. విషయం తెలుసుకున్న సీఐ రాజు పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకుని ప్రజలకు నచ్చజెప్పారు. చివరకు ప్రజలు జిరాక్స్ దరఖాసులతో దరఖాస్తులు చేసుకున్నారు. ఏది ఏమైనా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయ లోపంతో ప్రజలకు ఇబ్బందిగా మారుతుంది.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

జఫర్‌గఢ్: తిమ్మంపేట గ్రామానికి చెందిన అబ్బరబోయిన రాజయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు. తిమ్మంపేటకు చెందిన అబ్బరబోయిన రాజయ్య మూడేళ్ల నుంచి మామిడి తోటలో కూలీగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 2న తోట యజమాని కృష్ణమూర్తి మధ్యాహ్నం రాజయ్యకు ఫోన్ చేసి స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్నానని బైక్‌పై వచ్చి తీసుకెళ్లమని చెప్పడంతో వెంటనే బయలుదేరిన రాజయ్య మార్గమధ్యలో బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజయ్య బుధవారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇద్దరిపై కేసు

లింగాలఘణపురం: జనగామ–సూర్యాపేట రోడ్డులో ఈ నెల 2న ట్రాక్టర్‌ను ఢీకొని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన కిలోత్ నరేశ్ మృతి చెందాడు. కాగా, నష్ట పరిహారం ఇవ్వాలని పటేల్‌గూడెం వద్ద మృతదేహంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించిన మరిపెడకు చెందిన దేవేందర్, హరినాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైవేపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, భవిష్యత్‌లో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

చిల్పూరు/బచ్చన్నపేట: చిల్పూరు మండలంలోని వెంకటాద్రిపేట, బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో బుధవారం శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యాన అయోధ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా భక్తిశ్రద్ధలతో ఇంటింటి అక్షింతలు పంపిణీ చేశారు. అర్చకులు బొల్లేటి రాజేశ్వరశర్మ, సర్పంచ్ కందుల రఘుపతి, పంచాయతీ కార్యదర్శి పిట్ట బాబు, రాధ ఉన్నారు.

పాలకుర్తి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ రూరల్: మాట్లాడుతున్న సమ్మయ్య



దేవరుప్పుల: కేజీబీవీలో..



సావిత్రిబాయి ఆశయాలు కొనసాగించాలి

సంఘ సంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల జీవితాల్లో విజ్ఞానం నింపిన పేదల ఆశాజ్యోతి సావిత్రిబాయిపూలే అని ఆమె సేవలను కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



నర్మెట: నివాళులర్పిస్తున్న నాయకులు



లింగాలఘణపురం: సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు



కొడకండ్ల: ఆదర్శ పాఠశాలలో..



జఫర్‌గఢ్: వేడుకల్లో స్వేరోస్ ప్రతినిధులు



తరిగొప్పుల: పోతారంలో..



బచ్చన్నపేటలో..



పాలకుర్తి: కస్తూర్బా విద్యాలయంలో..

కళాకారుడికి సన్మానం



కొడకండ్ల: ఢిల్లీలో జరిగే కళా ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనే మోడల్‌కళాశాలకు చెందిన విద్యార్థి ఊర శివను బుధవారం బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సంస్థ వారు సన్మానించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నర్సింగాపురం గ్రామానికి చెందిన శివ తన ప్రతిభను చాటుకొని జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమని, జాతీయ స్థాయిలో కూడా రాణించి మండలానికి పేరు తేవాలని కోరారు. అక్బర్, మమతరాణి, సురేష్, సంధ్యారాణి, అశోక్, సౌజన్య, అరుణ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి



జనగామ రూరల్: గోర్ బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు అయిన ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని జిల్లా సేవాలాల్ సమితి కోరింది. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ సుహాసినికి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత మాట్లాడుతూ ప్రతి ఏటా సేవాలాల్ సేనా జయంతి సందర్భంగా సెలవు ప్రకటించాలని కోరుతున్నా ఫలితం లేదని అన్నారు. సాధారణ సెలవు ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు పేర్కొన్నారు.

బాలయేసులో క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల: క్యాలెండర్‌తోనే ఆశించిన భవిష్యత్ కార్యాచరణ రూపుదాల్చుకోవచ్చని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. విద్యార్థులు విద్యా సంవత్సరంలో ప్రణాళికబద్ధంగా ఉపాధ్యాయులు బోధించిన సూచనలు విధిగా పాటిస్తూ ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలన్నారు. ఖాజా, అనిత, మాధవి, మదన్‌మోహన్ ఉన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన సావిత్రి తదితరులు

సంక్షిప్త సమాచారం

వనదేవతలకు మొక్కుల చెల్లింపులు

దేవరుప్పుల: పాలకుర్తి ఎమ్మెల్యేగా మామిడాల యశస్వినిరెడ్డి గెలువాలని సంకల్పం నెరవేరినందుకుగాను బుధవారం సింగరాజుపల్లికి చెందిన సామాజిక నాయకుడు కొమ్ము సాయి ఆధ్వర్యంలో మేడారంలో సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు.

జిరాక్స్ సెంటర్ యజమానికి జరిమానా

చిల్పూరు: కొండాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులతో అందజేసే ఆధార్, రేషన్‌కార్డు తదితర జిరాక్స్‌లకు గ్రామంలోని బండి లక్ష్మి అధికంగా డబ్బులు వసూలు చేస్తోంది. బుధవారం దరఖాస్తుల పరిశీలనకు వచ్చిన కలెక్టర్‌కు దరఖాస్తుదారులు ఫిర్యాదు చేశారు. వెంటనే కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఒకవ్యక్తిని జిరాక్స్‌కు పంపగా అధికంగా డబ్బులు తీసుకోవడంతో అధికారులు రూ.1,000 జరిమానా వేశారు. ప్రత్యేకాధికారి కొర్నేలియస్, తహసీల్దార్ సరస్వతి, ఉపాధి ఏపీఓ మోహన్‌రావు, ఐకేపీ ఏపీఎం రమేష్‌కుమార్, సర్పంచ్ లొడెం రజితరవీందర్, ఏఈఓ వినయ్‌కుమార్, ఇన్‌చార్జి కార్యదర్శి పన్నీరు మధుసూదన్, మారబోయిన ఎల్లయ్యలు ఉన్నారు.

జాతరను అభివృద్ధి చేయాలి

తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరున్న లింగంపల్లి సమ్మక్క–సారలమ్మ జాతరకు ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను రమేశ్ కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు జగిత్యాల సాంబరాజు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. కాగా, బుధవారం ఎల్లమ్మ ఆలయ ఉపాధ్యక్షుడు నారగోని రవిచంద్ర బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశాడు. గౌడ శ్రీనివాస్, ప్రవీన్, వీరన్న, రాములు ఉన్నారు.

లింగంపల్లిలో..

లింగంపల్లి గ్రామానికి చెందిన గొడుగు అంజమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు నాయకులు రూ. 3వేలు ఆర్థికసాయం అందజేశారు. శ్రీనివాస్, బాలరాజు, నరేందర్ ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన ఐలయ్యకు..

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల ఐలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. సజ్జన్ నాయక్, ఉప్పుల ఉప్పలయ్య, అనిల్ కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల రక్తదానం

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి భర్త ప్రముఖ గుండెవైద్య నిపుణులు రాజేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు.


పుస్తకాల పంపిణీ

పాలకుర్తి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మామయ్య డాక్టర్ రాజేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని చెన్నూరు విద్యార్థులకు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ బుధవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపేందర్, యాకయ్య, ఉపేందర్ రావు ఉన్నారు.

సర్పంచ్‌పై ఎంపీడీఓకు ఫిర్యాదు

లింగాలఘణపురం: నేలపోగుల సర్పంచ్ దూసరి గణపతి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య బుధవారం ఎంపీడీఓ సురేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.34 లక్షలు ఉండగా అక్రమంగా డ్రా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు. ఎంపీటీసీ ఫిర్యాదు విషయం సర్పంచ్ గణపతి సోషల్ మీడియాలో తెలుసుకొని నిధుల వినియోగంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో పూర్తి ఆధారాలతో చర్చకు సిద్ధమని, అవగాహన లేని వ్యక్తులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదంటూ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు.

విరాళం



చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన ఆటో కార్మికులను ఆదుకునేందుకు పొట్లపల్లి చక్రధర్ రావు జ్ఞాపకార్థం చిల్పూరు ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు బుధవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. రత్నాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, శ్యాంసుందర్‌రెడ్డి, పేరాల సుధాకర్, నర్రెంముల రఘుపతి, జీడి జాన్ పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

చిల్పూరు: మండలంలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. చిల్పూరుగుట్ట ఆలయంలో పనిచేస్తున్న బొల్లం కృష్ణ పనిమీద ద్విచక్ర వాహనంపై చిన్నపెండ్యాలకు వస్తుండగా తీగలతండా సమీపంలో రాజవరం గ్రామానికి చెందిన శ్యామల రమేష్ బైక్‌పై వేగంగా వచ్చి కృష్ణ వాహనాన్ని ఢీ కొనడంతో తీవ్రగాయాలయ్యాయి.

మహిళకు తీవ్రగాయాలు..

చిన్నపెండ్యాలకు చెందిన తాళ్లపల్లి రామస్వామి (స్వామిమాల దారుడు) భార్యసౌందర్యతో ద్విచక్ర వాహనంపై హనుమకొండలో అయ్యప్ప దర్శనానికి వెళ్లాడు. తిరిగి స్వగ్రామానిక వస్తూ గ్రామ సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న కారు ఢీ కొనడంతో సౌందర్యకు కాళ్లు విరిగాయి. ఘన్‌పూర్ నుంచి కరుణాపురానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న రాజిరెడ్డిని వెనుకనుంచి కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు.

ప్రతి దరఖాస్తు కంప్యూటరైజ్ చేయాలి

లింగాలఘణపురం: ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును కంప్యూటరైజ్ చేయాలని అదనపు కలెక్టర్ సుహాసిని అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని నేలపోగులలో ప్రజా పాలన ఆరు గ్యారంటీల అభయ హస్తం దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక్క దరఖాస్తు కూడా గల్లంతు కావొద్దని, ప్రతి దరఖాస్తును ఎంపీడీఓ కార్యాలయంలో ఎక్సెల్ షీట్‌లో కంప్యూటరైజ్ చేయాలని తెలిపారు. ఎంపీడీఓ సురేందర్‌తో పాటు అధికారుల బృందం పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో తహసీల్దార్ వినయలత ఆధ్వర్యంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరిగింది.

పారదర్శక సమాచారంతో అర్హులకు సంక్షేమ పథకాలు

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం హయాంలో అమలు చేయబోయే ఆరు గ్యారంటీల పథకాలు పొందేందుకు తలపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులో పారదర్శకమైన సమాచారంతో అందజేయాలని డీఈఓ కె.రాము, ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. మండలంలోని సీతారాంపురం, నల్లకుంటతండా, పడమటితండా(డీ), రామచంద్రాపురంలో జరిగిన ప్రజాపాలనలో మొత్తం 1,760 దరఖాస్తులను స్వీకరించగా మండలంలో నేటికి మొత్తంగా 7,454లు ఐదు గ్యారంటీల, జనరల్ దరఖాస్తులు 1,766 వచ్చాయి. పలు గ్రామాల్లో కొనసాగే ప్రజాపాలన సమావేశాలను డీపీఓ రంగాచారీ పరిశీలించారు. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ ఉమామహేశ్వర్, ప్రత్యేకాధికారి హుస్సేన్, సర్పంచ్‌లు రెడ్డిరాజుల రమేష్, రాజన్న, బక్కమ్మ, కౌంస్యా, ఎంపీటీసీలు ఉపేందర్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

దరఖాస్తులు సరిపోను ఉన్నాయి

చిల్పూరు: ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు సరిపోను ఉన్నాయని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని మండల ప్రత్యేకాధికారి కోర్నేలియస్ అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లి, కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ సరస్వతి, డీటీ విమల, ఆర్‌ఐ శ్రీనివాస్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఏపీఓ మోహన్‌రావు, ఏపీఎం ఈద రమేష్‌కుమార్, సర్పంచ్‌లు లొడెం రజితరవీందర్, దివాకర్‌రెడ్డి, ఏదునూరి రవీందర్, ఎంపీటీసీలు ఐలమ్మ, రవీందర్ పాల్గొన్నారు.



లింగాలఘణపురం: అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుహాసిని

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

జఫర్‌గఢ్: ప్రజాపాలన ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని తమ్మడపల్లి (ఐ), తీగారం, దర్యానాయక్‌తండాలో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిరాక్స్‌కు ఎక్కువ వసూలు చేస్తే చర్యలు

బచ్చన్నపేట: ప్రజా పాలనలో భాగంగా ఆధార్, రేషన్ కార్డులు జిరాక్స్ షాపుల యజమానులు అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇక నుంచి అలాంటి ఆరోపణలు వస్తే తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విశాలాక్షి హెచ్చరించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వేరే ఏదైనా కాపీలను జిరాక్స్ తీస్తే ఒక్కో పేజీకి మూడు రూపాయలను మాత్రమే తీసుకోవాలని అధికంగా వసూలు చేస్తున్నారని పలువురు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. అలా అధిక ధరలను తీసుకున్న షాపు యజమానులకు జరిమాన విధిస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారి ఇస్మాయిల్, పంచాయితీ కార్యదర్శి రూపాచైతన్య ఉన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన..

జనగామ రూరల్: ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించాలని ప్రత్యేకాధికారి తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి టీం చైర్మన్ సంపత్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని చీటకోడూర్, సిద్దెంకి, యశ్వంతాపూర్, పెద్దరాంచర్ల గ్రామాల్లో దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. సర్పంచ్ కొత్త దీపక్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మండలంలోని కొడవటూర్, నక్కవానిగూడెం, ఇటుకాలపల్లి, రామచంద్రాపూర్‌లో బుధవారం చేపట్టారు. ఆరు గ్యారంటీల కోసం పలువురు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, మండల స్పెషలాఫీసర్లు ఇస్మాయిల్, బాలకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ, సర్పంచ్‌లు గంగం సతీష్‌రెడ్డి, ఏలూరి మాధవి, నాగిరెడ్డి రజిత, సుంకె లక్ష్మి, ఎంపీటీసీ కనుకయ్య పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సముద్రాల సర్పంచ్ గుండె విమలనర్సయ్య, తానేదార్‌పల్లి ఉపసర్పంచ్ మంతెన హరితఇంద్రారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బత్తిని రాజుగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా సముద్రాల, తానేదార్‌పల్లి, నమిలిగొండ, పాంనూర్ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. సర్పంచ్‌లు గాదె చంద్రయ్య, ఉప్పలస్వామి, కోతి రేణుకరాములు, ఎంపీటీసీలు పడిశాల సుగుణవెంకటేష్, ఇనుగాల రజితరాజిరెడ్డి, ఎంపీఓ సుధీర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన

పాలకుర్తి టౌన్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాపాలన ఉపయోగపడుతుందని ప్రజాపాలన నియోజవర్గ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి అన్నారు. మండలంలోని శాతాపురం, దుబ్బతండా, మైలారం, హరిజన కాలనీ, మంచుప్పుల గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. దుబ్బతండాలో చేపట్టిన గ్రామ సభలో రంగచారి దరఖాస్తులను పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ మొగులప్ప, మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి, కొండల్‌రెడ్డి, ఎంపీడీఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశం, సర్పంచ్‌లు భుక్య యాకూబ్‌నాయక్, పసులాది సుశీల వెంకటేష్, బుర్క కుమారస్వామి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఘన్‌పూర్ సీఐ సట్ల రాజు అన్నారు. మండలంలోని ఛాగల్లులో సైబర్ నేరాలపై ఘన్‌పూర్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు అధికం అయ్యాయని, ఫోన్‌లలో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాజు

ఆరోగ్య ఉప కేంద్రానికి ఫ్యాన్లు అందజేత



చిల్పూరు: కృష్ణాజీగూడెంలోని ఆరోగ్య ఉప కేంద్రానికి గ్రామానికి చెందిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నియోజకవర్గం ఇన్‌చార్జ్ మారపాక రమేష్ సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప కేంద్రంలో రోగులు, సిబ్బంది ఫ్యాన్లు లేక పోవడంతో ఇబ్బంది పడడాన్ని గమనించి అందజేయడం జరిగిందన్నారు.